


ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

# గుడ్ గవర్నెన్స్



R2A8
12103

## ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

# గుడ్ గవర్నెన్స్

గౌ॥ ముఖ్యమంత్రి గారి ఫోన్ ఇన్ కార్యక్రమం

27-12-2003 సాయంత్రం 5-30 గం॥ నుంచి 7-00 గం॥ వరకు

(తేజ, మాటీవి, విస్సా, ఇన్ కేబుల్‌లో ప్రత్యక్ష ప్రసారం)

★ ప్రజాస్వామ్యం అంటే

- ప్రజల కోసం
- ప్రజల చేత
- ప్రజలే పరిపాలన నిర్వహించుకోవడం

★ ప్రభుత్వం ప్రజలకు ఎంత చేరువ అయితే ఈ లక్ష్యం అంతగా నెరవేరినట్లు అవుతుంది.

★ ఈనాటి మన సమాజంలో మనిషి పుట్టిన నాటి నుంచి కూడా ఎన్నో సేవల కోసం ప్రభుత్వంపై ఆధారపడుతున్నాడు.

★ బర్త్ సర్టిఫికెట్ నుంచి ఆదాయం, కులం ధృవీకరించుకోవాలన్నా, కరెంటు, మంచి నీరు, విద్య, వైద్యం లాంటి సౌకర్యాలు పొందాలన్నా ప్రభుత్వం పైనే ఆధారపడాల్సి వస్తున్నది.

★ అందుకే గత 100 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువగా తీసుకువెళ్ళేందుకు ఎన్నో చర్యలు చేపట్టాము.

★ పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాము

★ జన్మభూమి, నీరు – మీరు, పచ్చదనం – పరిశుభ్రం లాంటి మహోన్నతమైన కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం అవుతున్నాయి.

★ అంతే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించేందుకు అనేక చర్యలు తీసుకున్నాము.

## "పరిపాలన" అంటే :

– ప్రభుత్వ విధానాలను, వ్యవహారాలను నిర్వహించడం.

– చక్కని విధానాలను, నిబంధనలను రూపొందించడం, అమలు జరపడం పరిపాలనా సామర్థ్యానికి నిదర్శనం.

– వనరులను సమర్ధవంతంగా వాడుకోవడం

## "ఇజాలకు" కాలం చెల్లింది :

★ ఇప్పుడు సంస్కరణల యుగం నడుస్తున్నది.

★ సంస్కరణలను "మానవీయ కోణం"లో అమలు జరపాలి.

★ ఈ దిశలోనే "సుపరిపాలన" అనే భావన రూపొందించాము.

★ దేశం మొత్తంలో తొలిసారిగా "సుపరిపాలన" చర్యలు చేపట్టిన ఘనత మనరాష్ట్రందే.

★ మనం ప్రవేశ పెట్టిన "సుపరిపాలన"ను అభినందించడమే కాకుండా అనేక రాష్ట్రాలు, దేశాలు మనల్ని అనుసరిస్తున్నాయి.

★ దేశంలో, ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఇప్పుడు మాట్లాడుతున్నది "సుపరిపాలన" గురించే





★ కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన అంతర్ రాష్ట్ర మండలి (ముఖ్యమంత్రుల సమావేశం)లో "సుపరిపాలన" అంశానికి ఎనలేని ప్రాధాన్యత వచ్చింది.

★ "సుపరిపాలన"పై మనం చేసిన "ప్రజెంటేషన్" అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కూడా అభినందించాయి.

★ సుపరిపాలనపై అంతర్ రాష్ట్ర మండలి ఏర్పాటు చేసిన సబ్ కమిటీకి ఛైర్మన్‌గా భారత్ ఉప ప్రధాని, ఉపాధ్యక్షుడుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, సభ్యులుగా ఆరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యవహరిస్తారు.

★ "సుపరిపాలన"కు కావల్సింది.

– మానవ వనరుల
– టెక్నాలజీ
– కమ్యూనికేషన్లు
– ఎలక్ట్రానిక్ మీడియా

★ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (IT) తో సామాన్య ప్రజలకు కూడా ఎన్నెన్నో సేవలు అందించవచ్చు. ఉదా :-



– మార్కెట్ ఇంటిలిజన్స్
– పౌర సేవల కంప్యూటరీకరణ
– టెలీ మెడిసన్
– టెలీ ఎడ్యుకేషన్

★ కమ్యూనికేషన్లవల్ల కూడా ప్రజలకు చాలా సేవలు అందించవచ్చు.

– ఉదాహరణకు Call Centres

★ ఎలక్ట్రానిక్ మీడియాతో కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి ఉదా :-

– మీరు ఇప్పుడు ఈ ప్రోగ్రాం చూస్తున్నారు. ఇది ఎలక్ట్రానిక్ మీడియావల్ల వున్న వుపయోగం

– కొన్ని కోట్ల మందితో మనం ఎక్కడ నుంచైనా మాట్లాడవచ్చు, వారితో సంప్రదించవచ్చు. అనేక కార్యక్రమాలను, విజయగాధలను అందరికి కళ్లకు కట్టినట్టు చూపించవచ్చు.

★ 'మీకోసం' కార్యక్రమం ఈ కోవలోనికి చెందిందే.

★ సుపరిపాలనలో భాగంగా అధికారులపై బాధ్యత పెంచేందుకు – సిటిజన్ చార్టర్లు ఏర్పాటు చేయడం జరిగింది.

★ ప్రజలను పీడిస్తున్న మరో ముఖ్య సమస్య

– అవినీతి

★ 'సుపరిపాలన'తో అవినీతి అరికట్టవచ్చు.

– COPE ఏర్పాటు

– కొత్త చట్టాలు

**కొత్త చట్టాల వివరాలు :-**

1. అవినీతి అధికారుల ఆస్తుల స్వాధీనం బిల్లు
2. పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌లో పారదర్శకత బిల్లు
3. పెర్ఫార్మెన్స్ అకౌంటబిలిటి బిల్లు

– టెండరు సంస్కరణలు

– ఇ-ప్రొక్యూర్‌మెంట్

★ ప్రతి పౌరుడికి ఇంటివద్దే ప్రభుత్వ సేవలు

– టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్

★ ప్రపంచీకరణ, సరళీకృత విధానంతో ప్రపంచంలో చాలా దేశాలు ఆర్థికంగా ముందడుగు వేశాయి.






★ W.T.O. తో ప్రపంచ వాణిజ్యంలో పోటీ పెరిగింది. అందుకు అనుగుణంగా మనమంతా మారాలి.

★ సంస్కరణల బాటలో అనేక దేశాలు నడిచి, ఆర్థికంగా ముందుకు దూసుకెళుతున్నాయి.

## గ్లోబలైజేషన్ - పోటీతత్వం


ప్రస్తుతం మనం పోటీ ప్రపంచంలో ఉన్నాం. ప్రపంచమంతా ఒక "గ్లోబల్ విలేజ్"గా మారుతున్నది. ఈ సందర్భంగా నాణ్యమైన వస్తువుల, సేవలకు డిమాండ్ పెరిగింది. దీనివల్ల పోటీతత్వం ఎక్కువ అయింది. ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే నైపుణ్యత సాధించుకోవాలి. నైపుణ్యత కోసం సుపరిపాలన అవసరమౌతుంది.



# ప్రభుత్వంలో సంస్కరణల వల్ల .....

- సామర్థ్యం పెరుగుతుంది
- వేగంగా పనులు చెయ్యడం అలవడుతుంది
- బాధ్యత పెరుగుతుంది
- పారదర్శకత సిద్ధిస్తుంది.

★ సంస్కరణల కారణంగా వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి వీలు కలుగుతుంది. వనరులను సమర్థంగా వినియోగించుకోవడం వల్ల బలహీన వర్గాల వారి కోసం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది.





★ సంస్కరణల ప్రారంభించక ముందు ఇండియా, చైనా తలసరి ఆదాయం దాదాపుగా సమానంగా ఉండేవి. ఉదాహరణకు 1973లో ఇండియా తలసరి ఆదాయం 853 అమెరికన్ డాలర్లు కాగా చైనా తలసరి ఆదాయం 839 అమెరికన్ డాలర్లు.


★ 1978లో చైనా ఆర్థిక సంస్కరణలను ప్రారంభించగా ఇండియా చాలా ఆలస్యంగా 1991లో ఆర్థిక సంస్కరణలను ప్రారంభించింది.





★ 2000 సంవత్సరంలో తలసరి ఆదాయం పోలిస్తే రెండు దేశాల మధ్య భారీ వ్యత్యాసం కన్పించింది. చైనా తలసరి ఆదాయం 3829 అమెరికన్ డాలర్లు కాగా ఇండియా తలసరి ఆదాయం 2407 అమెరికన్ డాలర్లు మాత్రమే.




# విదేశీ మారకద్రవ్య పరిస్థితి

★ సంస్కరణలు ప్రారంభించే నాటికి మన దేశంలో విదేశీ మారకద్రవ్యం నిల్వలు కేవలం ఒక బిలియన్ డాలర్లు మాత్రమే ఉండేవి కాగా సంస్కరణల ఫలితంగా విదేశీ మారకద్రవ్యం నిల్వలు గణనీయంగా పెరిగాయి.


★ 2003 డిసెంబర్ నాటకి విదేశీ మారకద్రవ్య నిల్వలు 100 బిలియన్ అమెరికన్ డాలర్లకు పెరిగాయి.

★ ఆసియా అభివృద్ధి బ్యాంకు (ABD) కి 1.3 బిలియన్ అమెరికన్ డాలర్లను ముందుగానే చెల్లించేందుకు కూడా ఇండియా ముందుకు వచ్చింది.

★ 12కు పైగా దేశాలకు 3 బిలియన్ అమెరికన్ డాలర్లు చెల్లించడం జరిగింది.







# టెలికాం రంగంలో సంస్కరణలు

★ 1999లో నూతన టెలికాం విధానం అమలులోకి వచ్చిన నాటి నుంచి గణనీయమైన ప్రగతి సాధించాం.

★ టెలిఫోన్ టారిఫ్ తగ్గడమే కాకుండా ప్రతి నెల 1.5 మిలియన్‌ల టెలిఫోన్‌లు కొత్తగా తీసుకుంటున్నారు.



## స్వర్ణ చతుర్భుజి రహదారి

★ ఢిల్లీ - కోలకతా - చెన్నై - ముంబాయి - ఢిల్లీ వరకు 5,846 కి.మీ. పొడవైన రహదారి నిర్మాణం చేపట్టడం జరిగింది.

★ దీని కోసం రూ. 25,050 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

★ దీన్ని 2004 డిసెంబర్ నాటికి పూర్తి చెయ్యాలని ప్రణాళిక రూపొందించడం జరిగింది.

★ నిర్మాణం పురోగతిలో ఉంది.

## అమెరికాలోని భారతీయులు

★ అమెరికాలోని భారతీయులు అన్ని ఇతర దేశాల వారి కన్నా అత్యధిక తలసరి ఆదాయం కలిగి ఉన్నారు.

★ ఆసియా భారతీయుల వార్షిక గృహ ఆదాయం 70,000 అమెరికన్ డాలర్లకు పైగా ఉంది (రూ. 32 లక్షలు)

★ సిలికాన్ వ్యాలీలోని ప్రతి నాలుగవ ఐటి ప్రొఫెషనల్ భారతీయుడు.

★ అదే విధంగా ఆ ప్రతి నలుగురిలో ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు.





## మార్పుదిశగా పరిపాలన



★ సుపరిపాలన అమలు చెయ్యడంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉంది.

★ ద్వితీయ తరం సంస్కరణల అమలులో రాష్ట్రం మార్గదర్శకంగా ఉంది.

★ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

## గుడ్ గవర్నెన్స్‌పై అంతర్‌రాష్ట్ర మండలి సబ్ కమిటి

★ ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరుగుతున్న 'సుపరిపాలన' మోడల్ దేశ వ్యాప్తంగా అమలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంది.

★ దీనికి అనుగుణంగా ఒక సబ్ కమిటీని నియమించింది. ఆ సబ్ కమిటీ

| | |
|---|---|
| ఛైర్మన్‌గా | - ఉపప్రధాని |
| ఉపాధ్యక్షుడుగా | - ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి |
| సభ్యులుగా | - అస్సాం, గుజరాత్, కర్నాటక, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఉంటారు. |

**కొన్ని ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ స్థాయిలో ఆదర్శవంతమైన స్థాయికి చేరుకున్నది.**

**న్యూయార్క్ టైమ్స్**
**27 డిసెంబర్ 2002**

## విధానం

★ సంస్కరణలపై విధానం అంటే అది సుపరిపాలనే.

★ సంస్కరణలను అన్ని రంగాలకు విస్తరించాల్సిన అవసరం ఉంది అవి :

- ఆర్థిక సంస్కరణలు
- పాలనా సంస్కరణలు
- ప్రభుత్వ రంగ సంస్థల సంస్కరణలు
- కార్మిక సంస్కరణలు
- న్యాయ సంస్కరణలు
- రాజకీయ సంస్కరణలు మొదలైనవి.

## పాలనా సంస్కరణలు

- టెండరు సంస్కరణలు
- కౌన్సిలింగ్
- రిక్రూట్‌మెంట్
- సోషల్ ఆడిట్





## అవినీతిపై పోరాటం

★ సుపరిపాలనలో మరో ముఖ్యమైన అంశం అవినీతి నిర్మూలన.

★ ఇందులో భాగంగా మాజీ ఛీఫ్ విజిలెన్స్ కమీషనర్ ఎన్. విఠల్ అధ్యక్షతన కమీషన్ ఆఫ్ పీపుల్స్ ఎంపవర్‌మెంట్ (COPE) ఏర్పాటు చెయ్యడం జరిగింది.

★ అవినీతి నిరోధక శాఖ (ACB), విజిలెన్స్ శాఖలను పటిష్టం చేయడం జరిగింది.

★ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవినీతి నిర్మూలనలో భాగంగా వినియోగించడం జరుగుతుంది.

## అవినీతి నిర్మూలనకు చట్టపరమైన చర్యలు

★ అవినీతి నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పలురకాల చర్యలను తీసుకుంటున్నది. ఈ చర్యలలో భాగంగా అవినీతికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగుల ఆస్థుల స్వాధీనానికి అవినీతి ప్రభుత్వం ఉద్యోగుల ఆస్తుల స్వాధీన బిల్లు - 2003ను తీసుకురావడం జరిగింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పరన్సీ ఇన్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ బిల్లు 2003, ఆంధ్రప్రదేశ్ పెర్ఫార్మెన్స్ ఎకౌంటబులిటీ బిల్లు - 2003లను తీసుకురావడం జరిగింది.


## శిక్షణ

★ HRD సంస్థను బలోపేతం చేయడం జరిగింది.

★ ప్రభుత్వ విభాగాలకు చెందిన అందరికి శిక్షణ.

★ మైండ్ సెట్ మార్చడం

★ కొత్త నైపుణ్యాన్ని తెచ్చుకోవడం.




## సంస్కరణల వల్ల వచ్చిన ఫలితాలు

★ రుణాలు తీర్చడం, VRS అమలు చెయ్యడం వల్ల రూ. 300 కోట్ల మేరకు ఏటా పొదుపు చేయడం జరుగుతోంది.

★ ప్రభుత్వ గ్యారెంటీల నుంచి ఏటా రూ. 100 కోట్లు విముక్తం చేయబడుతున్నది.

## కార్మిక సంస్కరణలు

★ కార్మిక సంస్కరణల్లో భాగంగా ఇప్పటికే ఉన్న చట్టాలలో తగు మార్పులు తీసుకురావడం జరిగింది.

★ 'పరిశ్రమ' అనే వివరణ నుంచి ప్రభుత్వంను మినహాయిస్తూ కాంట్రాక్టు లేబర్ చట్టం 1970ని సవరించడం జరిగింది.

★ మహిళల పని వేళలను సవరిస్తూ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం 1988ని సవరించడం జరిగింది.





★ స్వయం ధృవీకరణ / పద్ధతి అమలు

★ అప్పెరల్ పార్క్, ఐటి యూనిట్లు, బయోటిక్ తదితర నూతన రంగాలకు ఆహ్వానం పలకడం జరిగింది.

★ సంస్థకు చెందని బయటి వ్యక్తులు కార్యనిర్వాహక వర్గంతో ఉండటంవల్ల వస్తున్న సమస్యను పరిష్కరించడం కోసం ట్రేడ్ యూనియన్స్ చట్టం 1927కు సవరణ తీసుకురావడం జరిగింది.

★ కార్మిక యూనియన్ గుర్తింపు కోసం 250 శాతం సభ్యత్వం ఉండాలని సవరణ.

★ స్పెషల్ విభాగాల కోసం చట్టసవరణ.

## నష్టాల నుంచి లాభాల బాటలోకి సింగరేణి కాలరీస్

★ సంస్కరణల ఫలితంగా అప్పటివరకు నష్టాలలో ఉన్న సంస్థలు లాభాల బాటన పయనిస్తున్నాయి.

★ అలాంటి సంస్థల్లో ఉదాహరణగా సింగరేణి కాలరీస్ విషయం చెప్పుకోవచ్చు.

★ సింగరేణి కాలరీస్ 1996-97 సంవత్సరంలో మొత్తం రూ. 1220 కోట్ల మేరకు నష్టాలలో ఉండేది.

★ క్రమంగా లాభాల బాటలోకి వచ్చి 2001-02 నాటికి రూ. 417 కోట్ల లాభాన్ని సింగరేణి కాలరీస్ ఆర్జించింది.

### సింగరేణి కాలరీస్
#### కీలకవిజయాలు

| వివరాలు | 1996-97 | 2003-03 | లాభ శాతం |
|---|---|---|---|
| 8 గంటల పనికిగాను మొత్తం ఉత్పత్తి | 0.98 టన్నులు | 1.51 | 54 |
| 8 గంటల పనికిగాను ఆదాయం | 345.66 | రూ. 679.86 | 97 |
| సిబ్బందిపై సంక్షేమ ఖర్చు | 14,402 | రూ. 30194 | 110 |

### సింగరేణి కాలరీస్
#### కీలక విజయాలు

- రోడ్లు, వీధి దీపాలు, పాఠశాల నిర్మాణానికి వెచ్చించింది - రు.198 కోట్లు
- లాభంలో పనితీరు ప్రోత్సాహకాలుగా పంచినది - 11 శాతం

## హైదరాబాద్ నగర పాలక సంస్థ

★ మరో విజయగాథగా హైదరాబాద్ నగర పాలక సంస్థను చెప్పుకోవచ్చు.

★ సంస్కరణల ఫలితంగా హైదరాబాద్ నగర పాలక సంస్థ స్వరూపమే మారిపోయింది. అన్ని రంగాలలో ముందంజలో వుంది.

★ ఇదే విషయాన్ని దేశంలోని అన్ని ప్రత్యేక ధృవీకరణ సంస్థలు వెల్లడించాయి.





### హైదరాబాద్ నగర పాలక సంస్థ

- క్రిసిల్ వారి ఎ.ఎ ప్లస్ రేటింగ్
- 1991లో జీతభత్యాల బిల్లు 46.5 శాతం ఉండగా, 2003లో ఈ విలువ - 18.5 శాతం
- పారిశుద్ధ్య పనుల్లో బయట సంస్థల భాగస్వామ్యం

### హైదరాబాద్ నగర పాలక సంస్థ

| సంస్థ | విస్తీర్ణం (చ.కి.మీ.) | వార్షిక ఖర్చు మొత్తం (రు. కోట్లలో) |
|---|---|---|
| ప్రైవేట్ | 127.50 (75 శాతం) | 22.68 |
| నగర పాలక సంస్థ | 42.50 (25 శాతం) | 53.84 |

## రాజకీయ సంస్కరణలు

★ రాజకీయ సంస్కరణల్లో భాగంగా ఎంపిలు, ఎంఎల్ఏలు తాము గెలిచిన పార్టీని వదిలేస్తే తమ స్థానాలు కోల్పోవలసి వస్తుంది.

★ లోక్‌సభ / రాష్ట్ర శాసనసభల్లో మొత్తం బలానికి 15 శాతం మించకుండా మంత్రివర్గం ఉండేలా చూడటం.

★ రాజ్యసభ ఎన్నికలలో రహస్య బ్యాలెట్ పద్ధతి తీసేయడం.

## ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ

★ సాంకేతిక పురోభివృద్ధిని సుపరిపాలనకు చక్కగా వినియోగించుకోవడం జరుగుతున్నది.

★ సాంకేతిక పురోభివృద్ధి అంటే



- ఎలక్ట్రానిక్ మీడియా
- కంప్యూటర్లు
- కమ్యూనికేషన్లు

★ వీటన్నింటిని సమగ్రంగా వినియోగించుకోవడంవల్ల విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి.

★ టెలీ కమ్యూనికేషన్ విధానాన్ని ప్రవేశపెట్టి 'మీ కోసం' అమలు జరపడం జరుగుతోంది.

## మీ కోసం

★ 18.8.2003 నుండి ఈ కార్యక్రమం

- ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రసారం అవుతున్నది
- రోజూ 4 గంటల పాటు
- టెలి ఎడ్యుకేషన్ కార్యక్రమాలు
- 7,10 తరగతులకు (2 గంటలు)
- సామాజిక కార్యక్రమాలు (2 గంటలు) ప్రసారం అవుతాయి.





### కేబుల్ టి.వి. విస్తరణ

| రాష్ట్రం | కేబుల్ సౌకర్యం ఉన్న గృహాల శాతం |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ (దేశంలోనే ప్రథమస్థానం) | 40.53 (9 ప్రాంతీయ ఛానెళ్లు) |
| తమిళనాడు, పాండిచ్చేరి | 39.78 |
| కర్ణాటక | 36.23 |
| కేరళ | 21.78 |

## టెలీ కమ్యూనికేషన్లు


★ రాష్ట్రంలో టెలీకమ్యూనికేషన్ రంగం విస్తృతంగా వ్యాపించి వుంది.


★ 45,100 పొడవున ఆప్టిక్ ఫైబర్ నెట్‌వర్క్ అభివృద్ధి చెందింది.

★ టెలిఫోన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది.

### టెలికమ్యూనికేషన్లు


| | 1995 | 2003 |
|---|---|---|
| | (లక్షల్లో) | |
| టెలిఫోన్లు | | |
| ఫిక్స్‌డ్ లైన్లు | 6.47 | 35.00 |
| సెల్యులార్ | - | 16.00 |
| రాష్ట్రం 45,100 కి.మీ పొడవున్న ఫైబ్రిక్ ఆప్టిక్ నెట్‌వర్క్ | | |








# ఈ-సేవ

★ ప్రభుత్వ సిబ్బందికి ప్రజలకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు కనిష్ట స్థాయికి తీసుకురావాలనేది ప్రభుత్వ లక్ష్యం.

★ దీనివల్ల ప్రజలకు సౌకర్యంగా ఉండటమే కాకుండా ప్రభుత్వ పనితీరు సులభతరమౌతుంది.

★ అందువల్లే 113 సేవలను ఈ-సేవ ద్వారా ప్రజలకు అందించడం జరుగుతున్నది.

- పన్నుల చెల్లింపు
- పౌర సదుపాయాల బిల్లు చెల్లింపులు
- ఇన్‌కంటాక్సు ఇతర రిటర్న్ దాఖలు



### ఈ - సేవ విజయాలు

| | రూ. కోట్లు |
|---|---|
| ఇప్పటిదాకా జరిగిన లావాదేవీలు | 1.4 |
| ఈ సేవ ద్వారా లావాదేవీలు | 4,400 |
| ఈ సేవ సౌకర్యం ఉన్న పట్టణాలు | 117 |
| రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సెంటర్లు | 239 |

## CARD ప్రాజెక్టు

★ ప్రభుత్వ సేవలను సులభతరంగా అందించడం కోసం నిర్దేశించిందినది ఈ CARD ప్రాజెక్టు.

★ రిజిస్ట్రేషన్ శాఖలో ఈ ప్రాజెక్టు అమలు చెయ్యడం వల్ల ప్రజలకు ఎంతో సౌలభ్యంగా వుంది.

★ దీనివల్ల బనగూడిన ప్రయోజనాలను ప్రజలు ఇప్పటికే పొందుతున్నారు.







### కార్డ్ ప్రాజెక్ట్ (సి.ఎ.ఆర్.డి.)

రిజిస్ట్రేషన్:-

| | |
|---|---|
| గతంలో పట్టే సమయం | 1-7 రోజులు |
| ప్రస్తుతం పట్టే సమయం | 1 గంట |
| ఇప్పటిదాకా నమోదైన పత్రాలు | 44,28,525 |
| జారీ చేసిన ఇ.సి. సర్టిఫికెట్లు | 24,96,611 |

## స్మార్ట్ గవర్నమెంట్

★ పని సజావుగా జరిగే విధంగా ఆటోమేషన్ చేయడం ద్వారా జాప్యాన్ని తగ్గించడం.

★ నిర్ణయాలు తీసుకునే పద్ధతిని సరళతరం చెయ్యడం.

★ ఇంటర్నెట్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం.


## ఈ ప్రొక్యూర్‌మెంట్

★ అవినీతి నిర్మూలనలో భాగంగా ప్రవేశపెట్టిన ఈ ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి మంచి ఫలితాలను ఇచ్చింది.

★ టెండరు దాఖలు చేసే వారిని కిడ్నాప్ చేయడం, రింగ్‌గా ఏర్పడడం లాంటి సమాజ వ్యతిరేక చర్యలు అరికట్టడం జరిగింది.

★ ఇప్పటివరకు రూ. 2070 కోట్ల విలువైన టెండర్లు ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఖరారు చేయడం జరిగింది.

★ దీనివల్ల రూ. 200 కోట్ల మేరకు పైగా ఆదాయం సమకూరినట్లు అంచనా.





# సిటిజన్స్ చార్టర్లు

★ సుపరిపాలనలో భాగంగా దాదాపు 100 ప్రభుత్వ శాఖలకు సిటిజన్స్ చార్టర్లను రూపొందించడం జరిగింది.

★ దీనివల్ల పౌరులతో సన్నిహితమైన ప్రభుత్వం ఏర్పడటానికి వీలు కలిగింది.









# APSRTC : సేవల స్థాయి

★ సిటిజన్స్ చార్టర్ల అమలులో భాగంగా తీసుకున్న చర్యలవల్ల వస్తున్న మంచి ఫలితాలకు ఉదాహరణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ.

★ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పనితీరు మెరుగు పడిన కారణంగా ప్రయాణీకులకు విశిష్ట సేవలు అందుతున్నాయి.



# సాంకేతిక పరిజ్ఞాన వినియోగం

★ అన్ని అంశాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ప్రారంభమైంది.

★ ప్రజా సమస్యల పరిష్కారానికి ఆధునిక సౌకర్యాలను వినియోగించుకుంటూ కాల్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

★ అంతే కాకుండా

- 10,000 మంది ఛేంజ్ ఏజెంట్ల గుర్తింపు
- ప్రతి చేంజ్ ఏజెంట్‌కు సెల్‌ఫోన్
- కాల్ సెంటర్లు

ఉదా : "పరిష్కారం" రైతులు, అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు కలిసి కూర్చునే వేదిక.

# సమాచార సౌలభ్యం

★ 1000 డిజిటల్ కెమెరాల సదుపాయం

★ జరుగుతున్న పనులను ఫోటోలు తీయడం

★ రోడ్ల నిర్మాణం, ఇతర పనుల స్వీయ తనిఖీ


★ మొత్తం సమాచారాన్ని డిజిటైజ్ చేయడం

★ జి.వోలు, మార్కెట్ ధరలు, వాతావరణం, సరిఫికెట్లు

★ ఏ ప్రభుత్వ కార్యాలయాన్ని సందర్శించే అవసరం లేదు.









# పనితీరు లెక్కింపు, విశ్లేషణ వ్యవస్థ

★ ప్రభుత్వ సిబ్బంది నుంచి విభాగా అధిపతి ఉన్నతాధికారుల నుండి మంత్రుల వరకు పనితీరును మదింపు వేసే వ్యవస్థ ఇప్పటి వరకు రాష్ట్రంలో లేదు అలాంటి వినూత్న వ్యవస్థను తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రారంబించింది.

★ మంత్రి, కార్యదర్శి విభాగాధిపతి స్థాయి నుంచి కూడా పనితీరు అంచనా వేసేందుకు పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు రూపొందించడం జరిగింది.




# గ్రామీణ పాఠశాలపై ప్రజాభిప్రాయం

★ పాలనా వ్యవస్థ అందిస్తున్న సౌకర్యాలపై ప్రజా స్పందన తెలుసుకోవడం కూడా అవసరం.


★ అందులో భాగంగానే గ్రామీణ పాఠశాలల పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడం జరిగింది.

★ అదే విధంగా APSRTC బస్సు సర్వీసులపై కూడా ప్రజాభిప్రాయం సేకరించడం జరిగింది.









# అవార్డులు

★ సుపరిపాలన సాగిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు అవార్డులు ఎన్నో దక్కాయి.



# ముగింపు

★ పేదరిక నిర్మూలన, సంపద వృద్ధి, ఉన్నత విలువలతో కూడిన సమాజ స్థాపనకు సుపరిపాలన అమలు చేస్తున్నాము.

★ ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

★ "స్మార్ట్" ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుంది.

- సింపుల్
- మోరల్
- ఎకౌంటబుల్
- రెస్పాన్సివ్
- ట్రాన్స్‌పరెంట్

**ఇందుకోసం నిర్దేశించుకున్న లక్ష్యాలు :**

★ 2010 నాటికి పేదరిక నిర్మూలన

★ గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాల కల్పన, స్వయం ఉపాధి.

★ బలహీన వర్గాల సంక్షేమం

★ అందరికీ విద్య, అందరికీ ఆరోగ్యం, జనాభా నియంత్రణ

★ అధికార వికేంద్రీకరణ, గ్రామ సచివాలయ వ్యవస్థ

★ విద్యుత్ సంస్కరణల అమలు





★ ప్రపంచ ప్రమాణాలతో మౌలిక వసతుల కల్పన

★ సమగ్ర మహిళాభివృద్ధి

★ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అన్ని స్థాయిలలో భాగస్వామ్యం

★ అవినీతి నిర్మూలనపై అవిశ్రాంత పోరాటం

★ సామాన్యునికి ఐ.టి. సేవలు, ఇ-పరిపాలన

★ భవిష్యత్తులో మండల, గ్రామ స్థాయి వరకు ఇ-సేవ విస్తరణ.

★ అందరికీ భద్రత

★ వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం

★ అన్ని స్థాయిలలో పనితీరుకు గ్రేడింగ్

**ఈ లక్ష్యాలను సాధిస్తూ :**

★ మనదేశాన్ని 2020 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్నదే మన ఆకాంక్ష.

★ నాణ్యత, వినూత్న ప్రయోగాలు, ప్రగతిలో భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా తయారు చేయాలి.

★ మన ఆశయాల సాధనకు సుపరిపాలన వేగాన్ని నిర్ణయిస్తుంది.

